



రాజాం ప్రాంతంలో పట్టుబడిన మద్యం బాటిళ్లు (ఫైల్)



మందుచూపు

- రహస్య ప్రదేశాలకు మద్యం
- గుట్టుగా తరలింపు
- ఎన్నికల కోసం సర్దుబాటు
- అయినా తరచూ మద్యం పట్టివేత
- ప్రభుత్వ షాపుల నుంచే సరఫరా
- పెద్దల ప్రోత్సాహంతోనే వ్యవహారం

రాజాం/ రూరల్/ మెంటాడ, ఏప్రిల్ 7

రేగిడి మండలం రెడ్డిపేట జంక్షన్ వద్ద ఈనెల 5న పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ప్రభుత్వ మద్యం షాపు నుంచి 50 బాటిళ్లు తరలిస్తూ సేల్స్‌మెన్ పట్టుబడ్డాడు. ఇదేరోజు సంతకవిటి మండలం రామారాయపురం జంక్షన్ వద్ద 100 మద్యం బాటిళ్లతో జీఎస్ పురం గ్రామానికి చెందిన వ్యక్తి పోలీసులకు చిక్కాడు. ఇదేరోజు బాడంగి మండలం రేజేరుకు చెందిన ఓ వ్యక్తి నుంచి 15 మద్యం సీసాలను సెబ్ అధికారులు పట్టుకున్నారు. ముగ్గురిపైనా ఆయా స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

ఒకేరోజు పట్టుబడ్డ ఈ ముగ్గురే కాదు.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. జిల్లాలోని ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి మద్యం పక్కదారి పడుతోంది. నిత్యం ఇదో తంతుగా మారింది. ప్రభుత్వ మద్యం షాపుల్లో పనిచేస్తున్న సిబ్బందే మద్యం తరలింపులో కీలకపాత్రధారులు, సూత్రధారులుగా తెలుస్తోంది. ప్రభుత్వ పెద్దల అండదండలతోనే ఈ వ్యవహారం గుట్టుగా సాగుతున్నట్లు సమాచారం. జిల్లాలో నిత్యం పోలీసులకు పట్టుబడుతున్న మద్యం, తరలిస్తున్న వారిపై నమోదవుతున్న కేసులే ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా పెద్దసంఖ్యలో వందలాది బాటిళ్లు అధికారపార్టీకి చెందిన మండలస్థాయి, గ్రామస్థాయి నాయకుల ఇళ్లకు, వారి వారి పొలాల్లోని గిడ్డంగులకు తరలిస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

కొన్ని ఉదాహరణలు..

- ఈనెల 1న రేగిడి మండలం కాగితాపల్లి వద్ద ఇద్దరు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్న 70 మద్యం బాటిళ్లను రేగిడి ఎస్ఐ శ్రీనివాసరావు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.
- ఈనెల 3న బాడంగి మండలం ఆనవరం గ్రామ సమీపంలో బైక్‌పై తరలిస్తున్న 100 బాటిళ్లను ఎస్ఐ జయంతి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.
- ఈనెల 4న వంగర మండలం మద్దువలస జంక్షన్ వద్ద వంగర ఎస్ఐ జనార్దన్ 26 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.
- ఈ నెల 6న బొబ్బిలి ఎస్ఈబీ సర్కిల్ పరిధిలో బాడంగి మండలం గొల్లాది గ్రామానికి చెందిన వ్యక్తి మోటారు సైకిల్‌పై 104 మద్యం సీసాలు తరలిస్తుండగా పట్టుబడ్డాడు.
- 6న రేగిడి మండలం సోమరాజుపేట గ్రామంలో ఒక కిరాణా షాపులో 15 మద్యం బాటిళ్లు పట్టుబడినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.
- మార్చి 30న బొబ్బిలి మండలం కారాడ వద్ద ఓ మహిళ వద్ద 61 బాటిళ్లను ఎస్ఐలు రామారావు, తిరుపతిరావు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు.
- మార్చి 29న రేగిడి మండలం చినశిర్లాం వద్ద 48 బాటిళ్లు, మార్చి 27న వంగర మండలం వివిఆర్ పేటలో 100 బాటిళ్లను సబ్ సీఐ శ్రీధర్ దాడి చేసి పట్టుకున్నారు.

సిబ్బంది చేతివాటం..

రాజాం - శ్రీకాకుళం రోడ్‌లోని ఓ మద్యంషాపులో పనిచేస్తున్న ఉద్యోగి ఓ వృద్ధుడికి రెండు బాటిళ్లు ఇస్తే అతనిపై సీరియస్ అయిన సెబ్ అధికారులు ఒకరోజు అతన్ని విధులకు దూరంగా ఉంచారు. అయితే పదులసంఖ్యలో పట్టుబడుతున్న బాటిళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి.. ఎవరు సరఫరా చేస్తున్నారన్న ప్రశ్నకు మాత్రం వారి నుంచి సరైన జవాబు లేదు. షాపుల్లో పనిచేస్తున్న సిబ్బందే పెద్ద సంఖ్యలో మద్యంబాటిళ్లు అదనపు ధరలకు అమ్ముతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదంతా ఒకెత్తు కాగా కొంత మంది సిబ్బంది విధుల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో పది ఆపై బాటిళ్లను తమవెంట తీసుకువెళ్తున్నారన్న ఆరోపణలున్నాయి.



ఒడిశా నుంచి జిల్లాకు చేరుతున్న సారా ప్యాకెట్లు

షాపుల్లో సరుకు పేర్చరు..

వాస్తవానికి ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ నుంచి షాపునకు సరుకు వచ్చిన వెంటనే ఆమేర నమోదు చేసుకుని షాపుల్లో కనబడేలా పేర్చాల్సి ఉంది. అందుకు విరుద్ధంగా షాపులకు వచ్చిన మెటీరియల్‌ను అట్టపెట్టెల్లోనే ఉంచుతున్నారు. స్టాక్ ఉన్నమేరకు అందరికీ అన్ని బ్రాండ్లు అమ్మకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కొంత మెటీరియల్‌ను బాటిల్‌పై రూ.10 నుంచి రూ.20 వేసి డాబాలు, బార్లకు సరఫరా చేస్తున్నారన్న విమర్శలున్నాయి.

ప్రభుత్వ పెద్దల ఒత్తిడి..

పోలీసులు, సెబ్ అధికారులపై ప్రభుత్వపెద్దల ఒత్తిడి ఎక్కువగా ఉంటోందన్న ఆరోపణలున్నాయి. మద్యం బాటిళ్లతో పట్టుబడిన క్షణాల్లో కొంతమంది నాయకులు అధికారులకు కాల్‌చేసి కేసు నమోదు చేయవద్దని, చేయాల్సి వస్తే పట్టుబడిన బాటిళ్ల సంఖ్యను తగ్గిస్తూ కేసు నమోదు చేయాలని వారి వారి వాహనాలను సీజ్ చేయకుండా చూడాలంటూ సూచిస్తున్నట్లు సమాచారం.



అమ్మేవారిపై చర్యలేవీ?

అక్రమంగా మద్యం తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్న పోలీసులు, సెబ్ అధికారులు మద్యం సరఫరా చేసేవారిపై ఎందుకు ప్రేమ చూపిస్తున్నారన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. పట్టుబడుతున్న బాటిళ్లు ఏ షాపుల నుంచి బయటకు వెళ్తున్నాయి. ఎవరిచ్చారు. ఎక్కడ స్కేన్ అయ్యాయి. బేచ్ నెంబర్ ప్రకారం ఏఏ షాపుల నుంచి బయటకు వచ్చాయి.. వంటి అంశాలపై సెబ్ అధికారులు దృష్టి సారించడం లేదు. దీంతో షాపుల్లో పనిచేసే వారి ఆగడాలకు అంతూపొంతూ ఉండడం లేదు.

సాయంత్రానికే మూత.. ఆపై ఒడిశా మద్యమే గతి

మద్యం దుకాణాలు సమయపాలన పాటించడం లేదు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మద్యం విక్రయాలు జరపాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. కానీ చాలాచోట్ల సాయంత్రం 8 గంటలకు మూతపడుతున్నాయి. ఒక వేళ షాపులు తెరిచి ఉన్నా మద్యం అమ్మడం లేదు. ఉన్నతాధికారులు నిర్ణీత 1000 మద్యం సీసాలు మాత్రమే విక్రయించాలన్నారంటూ షాపు సిబ్బంది అక్కడ వరకే అమ్మకాలు చేసి ముగిస్తున్నారు. దీంతో షాపుల వద్దకు వస్తున్న వారు సిబ్బందితో గొడవలకు దిగుతున్నారు.

- జిల్లాలో పొరుగు (ఒడిశా) మద్యం ఏరులై పారుతోంది. ఏపీలో మద్యం అంటేనే ఒకరకమైన అభిప్రాయం ఉంది. నాసిరకం బ్రాండ్లుగా చెప్పుకుంటున్నారు. అవన్నీ వైసీపీ నేతల బినామీ కంపెనీలకు చెందినవన్న ఆరోపణలున్నాయి. ఈ తరుణంలోనే ఒడిశా మద్యం జిల్లాలో చలామణి అవుతోంది. గంజాం, గజపతి జిల్లాల నుంచి మద్యం జిల్లాలోకి ప్రవేశిస్తోంది. అక్కడ కావాల్సిన బ్రాండ్లతో పాటు ధర కూడా తక్కువగా ఉండడంతో మన జిల్లాకు చెందిన మందుబాబులు ఎగబడుతున్నారు. మరోవైపు ఒడిశా సారా కూడా జిల్లాలో చలామణి అవుతుండడం గమనార్హం.

గ్రామాల్లో నిల్వలు..

జిల్లాలో అనేక గ్రామాల్లో రహస్య నిల్వలు ఉన్నాయని బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. అధికార పార్టీ నాయకులు ముందుచూపుతో పెద్దఎత్తున మద్యం సీసాలు నిల్వ చేసినట్టు చెబుతున్నారు. మద్యం దుకాణాల్లోని సీసీ కెమెరాలను కాస్త పక్కకు తిప్పి పని కానిచ్చేస్తున్నట్టు విమర్శలున్నాయి. గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో చాలా వరకు పనిచేయకపోవడం అక్రమ రవాణాకు మార్గం సుగమం చేస్తోందని అంటున్నారు. ఒక్కరికి ఒకటే మద్యం సీసా అనడంతో మందుబాబులు నాటు వైపు మొగ్గుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నుంచి మైదాన ప్రాంతాలకు సారా అధికంగా దిగుమతి అవుతోంది.

ఒకరికి ఒకటే సీసా..

ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఒకరికి ఒకే మద్యం సీసా ఇవ్వాలని మద్యంషాపుల సిబ్బందికి చెప్పాం. అక్రమ మద్యం కలిగివున్నా, తరలించినా కేసులు నమోదు చేస్తున్నాం. గత ఏడాది ఏ నెలలో, ఏఏ రోజుల్లో, ఎన్నెన్ని సీసాలు అమ్మకాలు జరిగాయో..అందుకు తగ్గట్టుగా ఈ ఏడాది కూడా అమ్మకాలు చేపడుతున్నాం.

-మురళి, ఎక్సైజ్ సీఐ, మెంటాడ



ఏకతాటిపైకి..

- కూటమి ఆధ్వర్యంలో ఒక్కటవుతున్న నేతలు
- అసంతృప్తిని వీడి జనంలోకి
- వైసీపీని వీడని అసమ్మతి గళం
- బొత్స సమావేశానికి ఎమ్మెల్సీ డుమ్మా

(విజయనగరం- ఆంధ్రజ్యోతి)

కూటమి ఆధ్వర్యంలో మూడు పార్టీల నాయకులు, అభ్యర్థులు ఒకేతాటిపై వస్తున్నారు. దాదాపు అందరూ ఒక్కటయ్యారు. కొద్దిమేర అసంతృప్తికి లోనైన వారు కూడా అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని ఐక్యతారాగాన్ని ఆలపిస్తున్నారు. అందరం కలిసికట్టుగా పనిచేద్దామంటున్నారు. అదే వైసీపీలో చూస్తే కొన్ని నియోజకవర్గాల్లో అసమ్మతి సెగలు ఇంకా చల్లార లేదు. తాజాగా ఎస్.కోట నియోజకవర్గంలో మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో వైసీపీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఎమ్మెల్సీ రఘురాజుతో సహా ఆయన అనుచరులు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీపై బొత్స పరోక్షంగా విమర్శలు చేశారు. ఇష్టం లేకపోతే పార్టీకి రాజీనామా చేయాలంటూ విమర్శించారు. అలాగే బొత్స సొంత నియోజకవర్గం చీపురుపల్లిలో వైసీపీకి చెందిన కోట్ల సుగుణాకరరావు టీడీపీలో చేరారు. మెరకముడిదాం మండలంలో కోట్ల కుటుంబానికి చెందిన వారే బొత్స, చిన్న శ్రీనులకు ప్రధాన అనుచరులుగా ఉన్నారు. కోట్ల కుటుంబంలో చీలిక రావటంతో వైసీపీకి నష్టమేనన్న వాదన విన్పిస్తోంది. విజయనగరం ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్లకు నగరంలో బలమైన అసమ్మతి ఉంది. కీలక వైసీపీ నాయకులు ఇటీవల వరుసగా టీడీపీలో చేరారు.

తెలుగుదేశం పార్టీ విషయానికొస్తే టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ఏర్పడిన కారణంగా సీట్ల కేటాయింపుల ఇబ్బందులు ఎదురయ్యాయి. ముఖ్యంగా నెల్లిమర్ల నియోజకవర్గంలో ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు టిక్కెట్టును ఆశించి భంగపడ్డారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని అనుచరులు సైతం అతనిపై ఒత్తిడి తెచ్చారు. అయితే చంద్రబాబు, లోకేశ్‌లు సంప్రదింపులు జరిపి భవిష్యత్‌పై స్పష్టమైన భరోసా ఇచ్చారు. దీంతో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థి లోకం నాగమాధవితో ప్రచారంలో పాల్గొంటున్నారు.

- చీపురుపల్లి నియోజకవర్గ టిక్కెట్టును ఆశించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జునకూ నిరాశ ఎదురైంది. అసమ్మతి గళాన్ని విప్పారు. దీంతో చంద్రబాబు, లోకేశ్‌లు కబురు పెట్టి పరిస్థితిని వివరించారు. నాగార్జునతో విడివిడిగా మాట్లాడారు. అనంతరం రెండు మూడు రోజుల్లో నిర్ణయాన్ని ప్రకటిస్తానని నాగార్జున చెప్పినట్లు సమాచారం. అయితే కళావెంకట్రావు ప్రచారాన్ని ప్రారంభించారు. చీపురుపల్లిలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇప్పటికే కొంత మంది వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు కళావెంకట్రావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరే ప్రయత్నంలో ఉన్నారు.
- గజపతినగరం సీటును మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి కేఏ నాయుడు ఆశించారు. అయితే ఆయన సోదరుని కుమారుడు కొండపల్లి శ్రీనివాసరావుకు సీటు దక్కింది. దీంతో కేఏ నాయుడు విజయవాడలోనే మకాం వేసి సీటు కోసం ప్రయత్నాలు చేశారు. అంతే కాకుండా కేఏ నాయుడుకి వ్యతిరేకంగా ఇదే నియోజకవర్గంలో మరో గ్రూపు నడిపిన రాష్ట్ర పార్టీ నాయకుడు శివరామకృష్ణ కూడా విజయవాడలో ఉన్నారు. వీరు ఆదివారం మధ్యాహ్నం చంద్రబాబును కలిశారు. ఏ హామీ ఇచ్చారు అన్నది తెలియాల్సి ఉంది. ఇలా టీడీపీలో అసమ్మతిని చల్లారుస్తూ పార్టీ కేడర్‌ను అధినేత చంద్రబాబు ఏకతాటిపైకి తీసుకొస్తున్నారు. మరోవైపు జిల్లాలో అశోక్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాలు జరుగుతున్నాయి. వైసీపీ నుంచి వస్తున్న నాయకులతో అశోక్ బంగ్లా నిత్యం సందడిగా కన్పిస్తోంది.



కూటమి నేతల భేటీ

అశోక్‌గజపతిరాజు ఆధ్వర్యంలో భవిష్యత్ ప్రణాళికపై చర్చ

(విజయనగరం రూరల్)

జిల్లాలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి ప్రచార వ్యూహం ఖరారైంది. టీడీపీ సీనియర్ నేత అశోక్‌గజపతి రాజు అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఎన్నికల బరిలో వున్న అభ్యర్థులంతా హాజరయ్యారు. అదితి గజపతి రాజు, కొండపల్లి శ్రీనివాస్, లోకం మాధవి, కోండ్రు మురళీ, ఎన్ఈఆర్‌తో పాటు కూటమి పార్లమెంటు అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి రెడ్డి పావని, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని, మాజీ మంత్రి పడాల అరుణ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ వైఫల్యాల గురించి చర్చించారు. రానున్న ఎన్నికల్లో ఏమేమి అంశాలపై ముందుకు సాగాలన్న దానిపై ఒక ప్రణాళిక రూపొందించారు. త్వరలో జిల్లాకు రానున్న చంద్రబాబు పర్యటనపైనా చర్చించారు. ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ప్రజలకు విద్య వైద్యం అందని ద్రాక్షగా మిగిలాయన్నారు. అభివృద్ధి అనేదే లేకుండా పోయిందని, రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిలో కూటమి అధికారంలోకి రావడం చారిత్రక అవసరమన్నారు. ఈ విషయాన్ని ప్రజలు కూడా గుర్తించారని చెప్పారు.



అభ్యర్థులతో మాట్లాడుతున్న అశోక్‌గజపతిరాజు

సాగునీటికి కష్టమే

- ఏళ్లుగా ఆయకట్టు రైతుల ఎదురుచూపు
- శివారు పొలాలకు నీరు..అందని ద్రాక్షే
- నిరాశపరుస్తున్న గడిగెడ్డ ప్రాజెక్టు

గుర్ల, ఏప్రిల్ 7: గడిగెడ్డ రిజర్వాయర్‌తో శివారు రైతులకు ఊరట లేకుండా పోయింది. వారికి ఏళ్లుగా నిరాశే మిగులుతోంది. రిజర్వాయర్ గట్టు సామర్థ్యం పెంచడానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రూ.3.9 కోట్ల నిధులు మంజూరు చేసింది. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. దీంతో తోటపల్లి నుంచి చుక్కనీరు కూడా రాని పరిస్థితి. కాలువలు పూర్తిగా రూపు మారిపోయాయి. పిచ్చి మొక్కలతో అధ్వానంగా తయారయ్యాయి.

గుర్ల మండలానికి సంబంధించిన ఏకైక సాగునీటి ప్రాజెక్టు అయిన గడిగెడ్డ ప్రాజెక్టును 1965లో తీసుకొచ్చారు. ప్రాజెక్టు ద్వారా కుడి, ఎడమ కాలువల నుంచి 2900 ఎకరాలకు సాగునీరు అందుతుండేది. కుడి కాలువ నుంచి పకీరుకిట్టాలి, బురిలిపేట, పల్లిగండ్రేడు, గరికివలస, గజపతినగరం మండలం కెంగువ గ్రామానికి సాగునీరు అందుతుంది. అలాగే ఎడమ కాలువ నుంచి తెట్టంగి, గూడెం, పాలవలస, పున్నపురెడ్డిపేట, గోషాడ, కలవచర్ల గ్రామాలకు సాగునీరు అందించడానికి ఏర్పాటు చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా గోషాడ, కలవచర్ల గ్రామాలకు గడిగెడ్డ నీరు అందడం లేదు.

గడిగెడ్డ అభివృద్ధి పనుల్లో భాగంగా 2009లో కాలువల అభివృద్ధి, సిమెంట్ లైనింగ్ పనులకు రూ.16 కోట్లు కేటాయించి పనులు చేపట్టారు. ఆ నిధులతో కుడి, ఎడమ కాలువలకు సగం వరకే పనులు చేసి నిలిపేశారు. ఆ తర్వాత నుంచి ఎలాంటి కదలిక లేకపోయింది. టీడీపీ ప్రభుత్వంలో నిధులు కేటాయించినా ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారిపోవడంతో పరిస్థితిలో మార్పు రాలేదు. ఆయకట్టు శివారు ప్రాంత రైతులకు సాగునీరు అందడం లేదు.

2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కిమిడి మృణాళిని తోటపల్లి ప్రాజెక్టు నుంచి గడిగెడ్డకు సాగునీరు అందించేందుకు ప్రయత్నించారు. చప్టా పైనుంచి రోడ్డు వేయాలని గ్రామస్థులు కోరడంతో తేలికపాటి వాహనాలు వెళ్లేందుకు, గడిగెడ్డ నీరునిల్వ సామర్థ్యం పెంచేందుకు మృణాళిని రూ.13 కోట్లు కేటాయించారు. ఆ తర్వాత గుత్తేదారు పనులూ చేపట్టారు. అవి జరుగుతున్న సమయంలో 2019 సాధారణ ఎన్నికలు వచ్చాయి. కొత్తగా వచ్చిన వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ చేపట్టింది. పనులు మాత్రం జరగలేదు. దీంతో కాలువలు దయనీయంగా మారాయి. పూర్తిస్థాయిలో ఆయా గ్రామాలకు నీరు చేరడం లేదు. కలవచర్ల, గోశాడ, కోటగండ్రేడు తదితర గ్రామాలకు ఇప్పటివరకు నీరే అందలేదు.



పూడికపోయిన గడిగెడ్డ కాలువ

టీడీపీతోనే సంక్షేమం

రాజాం రూరల్: తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యపడుతుందని తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే తప్ప గ్రామాలలో అభివృద్ధి సాధ్యం కాదని ఆయన అన్నారు. మండల పరిధిలోని కొండగూడెం పంచా యతీ పరిధిలోని మాధవరాయపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు ఆదివారం పార్టీతీర్థం పుచ్చుకున్నాయి.

చంద్రబాబుతోనే భవిష్యత్తు

తెర్లాం: మండలంలో ఆదివారం డి.గదబవలసలో బాబు సూపర్ సిక్స్ పథకాలపై గ్రామ తెదేపా నా యకులు అవగాహన కల్పించారు. గడప గడపకూ వెళ్లి అవగాహన కల్పించారు. టీడీపీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకట నాయుడు, రాష్ట్ర వాణిజ్య విభాగాల కార్యనిర్వహక కార్యదర్శి వెంకటేశ్వర రావు, సర్పంచ్ జవాన రమేష్, కరణం రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

విజయనగరంలో 'బాబు చెంతకు బ్రాహ్మణాస్త్రం'

విజయనగరం రూరల్: టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అదితి గజపతిరాజును గెలిపించాలని కోరుతూ టీడీపీ బ్రాహ్మణ విభాగం చేపట్టిన 'బాబు చెంతకు బ్రాహ్మణాస్త్రం' కార్యక్రమం ఆదివారం నగరంలోని 8, 31 డివిజన్‌లో జరిగింది. టీడీపీ బ్రాహ్మణ విభా గం నాయకులు ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల కాలంలో ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో బ్రాహ్మణులపై జరిగిన దాడులు, దేవాలయాలపై జరిగిన ఘటనలను వివ రించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులైన అదితి గజపతిరాజు, కలిశెట్టి అప్పలనాయుడును గెలిపించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజాం రూరల్: గోపాలపురం సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 8న ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో ఏఈ కుమార్ తెలిపారు. ఫలితంగా బొబ్బిలిరోడ్, గోపాలపురం, వస్త్రపురికాలనీ, కొండంపేట, కంచరాం, రాజయ్యపేట, గడిముడిదాం, ఆగూరు, అమరాం, దోసరి, రామినాయుడు వలస, తదితక గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ కుమార్ వివరించారు

'పవన్‌కల్యాణ్ హత్యకు కుట్ర'

శృంగవరపుకోట రూరల్: జనసేన అధ్యక్షుడు ప వన్‌కల్యాణ్ హత్యకు కుట్ర జరుగుతోందని సౌత్‌ఇండి యా కాపు అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు వబ్బిన సన్యా సినాయుడు ఆరోపించారు. ఆదివారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కడప జిల్లా నుంచి రౌడీ గ్యాంగ్ పిఠాపురం వచ్చిందని, వీరి నుంచి పవన్‌కు ప్రాణహాని ఉందన్నారు. కడప నుంచి వచ్చిన రౌడీలను అదు కోవాలని, పవన్‌కల్యాణ్‌కు ఎటువంటి హాని జరి గినా దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి జగన్ వహించాలని కోరారు.

ఓం సదనంలో పూజలు

లక్కవరపుకోట (కొత్తవలస): మండలంలో తుమ్మికాపల్లిలో గల ఓంసదనంలో 108 శివలింగాలకు ఆది వారం రుద్రాభిషేకాలు నిర్వహించారు. పాల్గుణ మాస శివ రాత్రి సందర్భంగా శివలింగాలకు రుద్రహోమం, రుద్రాభిషేకం జరిపించారు. అంపోలు ఉమామహేశ్వర శర్మ, కిరణ్‌కుమార్‌శర్మ, జగన్నాథశర్మ ఆధ్వర్యంలో యజ్ఞ యాగాలు ఘనంగా జరిగాయి.

జంతు సంక్షేమ చట్టాలపై అవగాహన

విజయనగరం దాసన్నపేట: జంతు సంక్షేమ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జంతు సంక్షేమ చట్టాల ట్రైనర్ సూరాబత్తుల గోపాల్ అన్నారు. ఆదివారం కణపాక యూత్ హాస్టల్‌లో జంతు చట్టాలపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో గోపాలరావు హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు జంతువుల సంక్షేమంపై బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లోగిశ రామకృష్ణ మాట్లాడుతూ, జిల్లాలో పశు వులను వధించి విదేశాలకు అక్రమంగా తరలిస్తున్న ముఠాలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సంద ర్భంగా గో సంరక్షణకు కృషి చేస్తున్న కేదారిశెట్టి వెంకట రామ సత్యనారాయణ, రాజకుమారి, మనోజ్‌కుమార్ జైన్, తేజావంత్, ఈశ్వరీలను సత్కరించి మెమోంటో లను అందజేశారు.

ముస్లిం పేద కుటుంబాలకు వితరణ

బొబ్బిలి: రంజాన్ పండుగను కుటుంబ సభ్యులంతా ఆనందంగా జరుపుకునేందుకు 150 పేద ముస్లిం కుటుంబాల వారికి రోటరీక్లబ్ ప్రతినిధులు నిత్యావసర సరుకులను అందజేశారు. స్థానిక షాదీఖానాలో హుదా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మహ్మద్ రఫీ, ఇంతియాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కారుణ్యఫౌండేషన్, రోటరీక్లబ్ చైర్మన్ జేసీ రాజు, రోటరీ రీజినల్ కార్యదర్శి తూముల కార్తీక్ ఈ సరుకు లను పంపిణీ చేశారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

తెర్లాం: చిన్ననాటి నుంచే పుస్తకాలు చదవడం అల వాటు చేసుకోవాలని స్థానిక గ్రంథాలయ శాఖ అధికారి సీహెచ్ కృష్ణమూర్తి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం నిర్వహించిన చదవడం మా కిష్టం అనే కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా పిల్లలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. పురాణాలు, ఇతిహాస కథలు, గ్రంథాలయంలో చదివించారు.

టీడీపీకి గ్రామాల్లో స్పందన

బాడంగి: గ్రామాల్లో రోజురోజుకీ టీడీపీకి ఆదరణ పెరుగుతోందని జిల్లా టీడీపీ బీసీ సాధికార కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు అన్నారు. ఆదివారం డొంకినవలస గ్రామంలో జయహో బీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయహో బీసీ సభలు జరుగుతున్న ప్రాంతాల్లో అన్ని నియోజకవర్గాల్లోని ప్రజలు సభలకు అధిక సంఖ్యలో హాజరై తమ సం ఘీభావం తెలుపుతున్నారని, రానున్న రోజుల్లో టీడీపీకి గెలుపు తథ్యమని ఆయన అన్నారు. రాష్ట్ర ఎస్టీ సెల్ జన రల్ సెక్రటరీ పాలవలస గౌరు, తెంటు రవిబాబు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

తీర్థంలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్

జామి: మండలంలోని సోమయాజులపాలెంలో నిర్వహించిన తీర్థ మహోత్సవంలో గజపతినగరం కూట మి అభ్యర్థి కేఏ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక యువత, నాయకులతో కలిసి పూజలుచేశారు. ఈ ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

వ్యాస రచన పోటీలు

రాజాం: మండలం కంచరాం ఎస్టీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈనెల 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిందని అంబేడ్కర్ యూత్ సభ్యులు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అంబేడ్కర్ జయంతి సందర్భంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

కలగా మిగిలేనా?

- పూర్తికాని రామతీర్థం బైపాస్ రోడ్డు నిర్మాణం
- ఫైళ్లలోనే ప్రతిపాదనలు.. తెరపడని భక్తుల కష్టాలు



బైపాస్ రోడ్డు నిర్మించాల్సిన ప్రాంతం ఇదే

నెల్లిమర్ల, ఏప్రిల్ 7: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం గ్రామంలోని బోడికొండను ఆనుకుని బైపాస్ రోడ్డు నిర్మాణం కలగా మిగిలిపోయింది. రామతీర్థంలో ఎప్పటికప్పుడు వేలాది మంది భక్తులతో జాతరలు జరుగుతున్న దృష్ట్యా వాహనాల రాకపోకలకు వీలుగా గ్రామం మధ్యలో కాకుండా కొండను ఆనుకుని గ్రామం వరకు బైపాస్ రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించారు. నెల్లిమర్ల నుంచి రణస్థలానికి వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు రామతీర్థం గ్రామం మధ్య నుంచి వెళ్తుండడంతో వాహనాల రాకపోకలకు, ఇటు స్థానిక ప్రజలకు తీవ్ర అవస్థలు కలుగుతున్నాయి. ప్రధానంగా రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో జరిగే ఉత్సవాల సమయంలో ఈ రోడ్డు భక్తులతో నిండిపోవడంతో ట్రాఫిక్ స్తంభించి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఏటా శివరాత్రి నాడు, ఆ మరుసటి రోజున లక్షలాది మందితో జరిగే పెద్ద జాతర సమయంలో రామతీర్థం అవల ఉన్న గ్రామాలకు చెందిన ప్రజలు, ప్రయాణికులు రామతీర్థం దాటడం కత్తి మీద సాము లాగే ఉంటుంది. ఈ ఉత్సవాల సమయంలో కష్టాలను పరిగణలోకి తీసుకుని రామతీర్థం గ్రామం మధ్యలో నుంచి వెళ్లే ఆర్ అండ్‌బీ రోడ్డును శాశ్వతంగా దారి మళ్లించాలనే ఆలోచనలతో గత ఎన్నికల సమయంలో బైపాస్ రోడ్డును నిర్మిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రకటించారు. ఆ హామీ ఇప్పటికీ నెరవేరలేదు. ప్రజల కష్టాలు అలాగే ఉన్నాయి. ఉత్సవ సమయంలో సమీపంలోని సీతారామునిపేట-దన్నాన పేట రోడ్డును ప్రజలు, ప్రయాణికులు ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని స్థానికులు, మండల ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

చంద్రబాబు విజనరీ నాయకుడు

- యువతీ, యువకుల సదస్సులో టీడీపీ అభ్యర్థి అదితి గజపతిరాజు



మాట్లాడుతున్న అదితి

విజయనగరం రూరల్, ఏప్రిల్ 7: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విజనరీ నాయకుడని, 2020 తొలి ప్రణాళికతో ఆయన ఎంతో విజయం సాధించారని, ఆ ఫలాలు అందరికీ అందాయని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి అదితి గజపతిరాజు అన్నారు. 'ఫస్ట్ ఓటు ఫర్ సీబీఎన్' కార్యక్రమంలో భాగంగా ఆమె 18 ఏళ్లు దాటి, తొలిసారిగా ఓటు వేయబోతున్న యువతీ, యువకులతో ఆదివారం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి విజయనగరం నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లు, మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి 18 ఏళ్లు దాటిన యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువతీయువకులైన సాయివంశీ, మాధవి అడిగిన పలు ప్రశ్నలకు అదితి సమాధానం ఇచ్చారు. తెలుగుయువత నాయకులు గంటా రవి, పొగిరి పైడిరాజు, కర్రోతు రాధామణి, అవనాపు విజయ్, బెవర భరత్, మాతా బుజ్జి, పీతల కోదండరామ్, జనసేన నాయకుడు చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య



ఐక్యతా రాగం తెలుపుతున్న ఈశ్వరయ్య

విజయనగరం దాసన్నపేట, ఏప్రిల్ 7: రానున్న ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ ఉమ్మడి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యుడు ఈశ్వరయ్య చెప్పారు. ఆదివారం అమర్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022 సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిలో పోటీ చేస్తున్న అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులను గెలిపించి, దేశాన్ని రాజ్యాంగ హక్కులను ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. బీజేపీ మతోన్మాద విధానాల నుంచి దేశాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బుగత అశోక్, ఆనందరావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రమేష్, సతీష్, శ్రీనివాసనాయుడు, కూర్మినాయుడు, రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని పోగొడదాం

- పల్సస్ సీఈవో గేదెల శీనుబాబు



మాట్లాడుతున్న శ్రీనుబాబు

విజయనగరం దాసన్నపేట, ఏప్రిల్ 7: ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిలో వెనుకబడడానికి, ప్రజలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస పోవడానికి ఆ మూడు కుటుంబాలే కారణమని పల్సస్ సీఈవో గేదేల శ్రీనుబాబు అన్నారు. ఆదివారం కంటోన్మెంట్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆ మూడు కుటుంబాలు అభివృద్ధి చెందుతున్నాయి తప్ప, ఇతర కుటుంబాలు వృద్ధిలోకి రావడం లేదన్నారు. లక్షలాది మంది ఉత్తరాంధ్ర ప్రజలు ఇతర ప్రాంతాలకు భవన నిర్మాణ కార్మికులుగా, సెక్యూరిటీ గార్డులుగా వలస పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. త్వరలో ఉత్తరాంధ్రలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. స్థానిక నాయకులను కాదని, వలస నాయకులను ప్రోత్సహించడం సమంజసం కాదన్నారు. ఉత్తరాంధ్రే అభివృద్ధే ధ్యేయంగా తమ సంస్థ పనిచేస్తున్నదని 5 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. జిల్లాలో వ్యవసాయాధారిత పరిశ్రమలు స్థాపించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో తూర్పు కాపు సామాజిక వేదిక ప్రతినిధులు మజ్జి అప్పారావు, రొంగలి రామారావు, వెంకట రమణ, రమణమూర్తి, నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ ప్రోద్బలంతోనే అరెస్టులు



నిరసన తెలుపుతున్న కార్మికులు

బొబ్బిలి, ఏప్రిల్ 7: మిమ్స్ ఉద్యోగులు, కార్మికులను అధికార పార్టీ ప్రోద్బలంతోనే అక్రమ అరెస్టులు చేశారని సీఐటీయూ యూనియన్ నాయకులు ఆరోపించారు. స్థానిక నవ్యా జూట్‌మిల్లు ముందు ఆదివారం యూనియన్ నాయకులు టి.సత్యారావు, చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మణికుమార్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలను అమలు చేయాలని మిమ్స్ కార్మికులు, ఉద్యోగులు పోరాటం చేస్తున్నప్పటికీ యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. వైసీపీ నాయకుల అండదండలతో పోలీసులు మిమ్స్ కార్మికులను, ఉద్యోగులను, సీఐటీయూ నాయకులను అన్యాయంగా అరెస్టు చేసి జైలుకు పంపారని ఆరోపించారు. కేసులను ఉపసంహరించుకుని కార్మికుల, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులంతా నినాదాలు చేశారు.

టీడీపీదే విజయం



టీడీపీలో చేరిన అరికతోట గ్రామస్థులతో బేబీనాయన

బొబ్బిలి, ఏప్రిల్ 7: టీడీపీ విజయం తథ్యమని బేబీనాయన అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బొబ్బిలి పట్టణంలోని 16 వ వార్డులో బేబీనాయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక యాతవీధిలోగల మజ్జి గౌరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓట్లను అర్థించారు. వార్డు ఇన్‌చార్జి రాయపురెడ్డి భాను ఆధ్వర్యంలో అభిమానులంతా బేబీనాయనను గజమాలతో సత్కరించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, జనసేన నాయకులు గిరడ అప్పలస్వామి, పాలూరు బాబు, లంక రమేష్, పెద్దింటి మనోజ్ తదితరులు పాల్గొన్నారు. మహిళలంతా పూలాభిషేకం చేశారు. మత్స్యకారుల సంఘం సీనియర్ నేత కంచి వెంకటరావు ఆధ్వర్యంలో అభిమానులు చేపను బహూకరించారు. ● బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రామభద్రపురం మండలం ఆరికతోట, జగన్నాథపురం గ్రామాలకు చెందిన 250 కుటుంబాల వారు ఆదివారం బొబ్బిలి కోటకు వచ్చి బేబీనాయన సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జనసేన నాయకులు కనకల శ్యామ్, అల్లు రమేష్ ప్రోద్బలంతో వారంతా పార్టీలో చేరడంతో పార్టీ కండువాలు వేసి బేబీనాయన సాదరంగా ఆహ్వానించారు. జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, చింతల రామకృష్ణ, కర్రోతు తిరుపతిరావు, కరణం విజయ భాస్కరరావు, జనసేన నాయకుడు పాలూరు బాబు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.

జగన్‌ను ఇంటికి పంపాలి



ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కోళ్ల లలితకుమారి

లక్కవరపుకోట, ఏప్రిల్ 7: మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఆదివారం ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కోళ్ల లలితకుమారి పార్టీ నేతలతో కలసి ప్రచారంలో జోరు పెంచారు. మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల మల్లునాయుడు ఆధ్వర్యంలో టీడీపీ-జనసేన నేతలు కార్యకర్తలతో కలిసి బాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కొత్తవలస మండలంలో రాజపాత్రుని పాలెం, మిందివలస రామచంద్రాపురం, గవరపాలెం గ్రామాల్లో జయహో బీసీ, ఎన్నికల శంఖారావం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశానికి మండలం నుంచి పెద్ద ఎత్తున బీసీలు తరలివచ్చారు. కరెడ్ల ఈశ్వరరావు, రమణమూర్తి, మల్లారామకృష్ణ, ఒబ్బిని సత్యనారాయణ, రమేష్‌ను, మండల స్థాయి టీడీపీ-జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ● **శృంగవరపుకోట రూరల్:** రాష్ట్రంలో బీసీలకు పెద్దపీట వేసింది టీడీపీ అని అని కోళ్ల లలితకుమారి అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటరమణపేట గ్రామంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వరరావు ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ సోమేశ్వరరావు, వైఎస్ ఎంపీపీ సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ గనివాడ సంతోష్‌కుమారి, మాజీ ఎంపీపీలు రెడ్డి వెంకన్న, రమణమూర్తి, నాయకులు జీఎస్ నాయుడు, ఇందుకూరి శ్రీనివాసరాజు, బాలభరత్ తదితరులు ఉన్నారు.

వైసీపీ పాలనలో అందరికీ అన్యాయమే



టీడీపీలో చేరిన వారితో కోండ్రు మురళీమోహన్

రాజాం, ఏప్రిల్ 7: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు సంక్షేమ పథకాలు పూర్తిగా నిర్వీర్యం చేశారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఆదివారం శ్యాంపురం క్యాంపు కార్యాలయంలో మండలం అమరాం గ్రామానికి చెందిన 30 ఎస్సీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ పార్టీకి చెందిన కోనారి సింహాచలం, కుప్పిలి రాము, తదితరులు ఉన్నారు. ● గ్రామస్థాయిలో నాయకత్వాన్ని పెంచడమే లక్ష్యంగా నారా చంద్రబాబు నాయుడు సాదికారత కమిటీలను ఏర్పాటు చేశారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోండ్రు మురళీ అన్నారు. ఆదివారం పొగిరి గ్రామంలో జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

రేగిడి: మండలం పారంపేటలో ఆదివారం రాజాం అసెంబ్లీ, విజయనగరం పార్లమెంటరీ టీడీపీ అభ్యర్థులు కోండ్రు మురళీ, కలిశెట్టి అప్పలనాయుడులకు మద్దతుగా మండల టీడీపీ విస్తృత ప్రచారం చేశారు. మండల పార్టీనేత డీసీసీబీ మాజీ చైర్మన్ దూబ ధర్మారావు, కాగితాపల్లి సర్పంచ్ దూబ నిర్మాళరాణి, గ్రామప్రతినిధి దూబ అప్పలనాయుడు ఇంటింటికీ వెళ్లి టీడీపీ సిక్స్‌గ్యారెంటీ స్కీమ్‌లు వివరిస్తూ, టీడీపీ అభ్యర్థులకు మద్దతు పలకాలని కోరారు.

రెండు ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదం

- ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరి మృతి, నలుగురికి అస్వస్థత
- మరో ముగ్గురికి స్వల్ప గాయాలు

పరవాడ, ఏప్రిల్ 7: విశాఖ ఫార్మాసిటీలో శనివారం అర్ధరాత్రి, ఆదివారం తెల్లవారుజామున వేర్వేరు పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. మరో నలుగురు అస్వస్థతకు గురికాగా, ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదాలకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ● ఆల్కలీ మెటల్స్ లిమిటెడ్ యూనిట్ -3 పరిశ్రమలో ఆదివారం తెల్లవారుజాము నాలుగున్నర గంటల ప్రాంతంలో ప్రొడక్ట్ బ్లాక్‌లోని జీజీ-2 ట్యాంక్ పైపులైన్ వద్ద మిథైల్ నైట్రేట్ గ్యాస్ లీకైంది. పైపులైన్‌కు సంబంధించి ఎల్ బెండ్ వద్ద లీకేజీ కావడంతో సీ షిఫ్ట్ విధుల్లో ఉన్న సీహెచ్ రమణ (32) విపరీతంగా గ్యాస్ పీల్చడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. పైఫ్లోర్‌లో పని చేస్తున్న కార్మికులకు గ్యాస్ వాసన రావడంతో కిందకు దిగి వచ్చి చూసేసరికి అప్పటికే రమణ అపస్మారకస్థితిలో పడి ఉన్నాడు. ఆస్పత్రికి తరలించే లోపు మార్గ మధ్యంలో మృతి చెందాడు. అలాగే అతనిని చూసేందుకు వచ్చిన నలుగురు కార్మికులు ఎ.శ్రీనివాసరావు (పైడివాడ అగ్రహారం), వై.గోపాల్ (రేగడివలస), వి.అప్పారావు (లంకెలపాలెం), బి.రవీంద్ర (చోడవరం) అస్వస్థతకు గురయ్యారు. వెంటనే తోటి కార్మికులు వారిని తొలుత అనకాపల్లి ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స అందజేశారు. మెరుగైన వైద్యం కోసం నలుగురిని విశాఖలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం నలుగురు కోలుకున్నారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదంలో మృతి చెందిన సీహెచ్ రమణ స్వస్థలం విజయనగరం జిల్లాలోని పూసపాటిరేగ మండలంలో గల గొల్లపేట గ్రామం. ఆయన భార్య సత్యవతి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత 11 ఏళ్లుగా పరిశ్రమలో సూపర్‌వైజర్, కెమిస్ట్‌గా పనిచేస్తున్నారు. తానాంలో నివాసం ఉంటూ విధులకు హాజరవుతున్నారు. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కి తరలించారు. ప్రమాదం విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ పైలా జగన్నాథరావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ పరిశ్రమను సందర్శించారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను కంపెనీ షిఫ్ట్ సూపర్‌వైజర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నలుగురి కార్మికుల పరిస్థితి గురించి వాకబు చేశారు. ● అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్-6 పరిశ్రమలో శనివారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో వీటీడీ డ్రయర్ రూములో ప్రమాదం చోటు చేసుకుంది. పరిశ్రమలో ఫిట్టర్‌గా పనిచేస్తున్న ఆళ్ల గోవింద(32) డ్రయర్ రూము బోల్టు బిగించే క్రమంలో ఒక్కసారిగా డోర్ తెరుచుకుంది. దీంతో లోపల ఉన్న మిథైల్ నైట్రేట్ గ్యాస్ ఒక్కసారిగా రావడంతో పీల్చి కుప్పకూలిపోయాడు. ఈ క్రమంలో డ్రయర్ రూము డోర్ ఓపెన్ అయి శబ్దం రావడంతో సమీపంలో ఉన్న కిటికీ గ్లాస్ పగిలి అక్కడే పనిచేస్తున్న సూపర్‌వైజర్ బి.నరేంద్ర కంటికి తగలడంతో గాయమైంది. అలాగే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.బాబ్జీ, మరో ఫిట్టర్ బి. గోవింద స్వల్పగాయాలతో బయటపడ్డారు. కాగా కుప్పకూలిన గోవిందను తొలుత అగనంపూడి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి విశాఖలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మృతుని స్వస్థలం పాలకొండ. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. పరవాడ డీఎస్పీ కేవీ సత్యనారాయణ పర్యవేక్షణలో సీఐ బాలసూర్యారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల సీజ్

బొబ్బిలి: వేగావతి నదీ పరివాహక ప్రాంతంలో ఇసుకాసురులు తమ అక్రమ రవాణా దందాను కొనసాగిస్తూనే ఉన్నారు. ఆదివారం ఉదయం బొబ్బిలి మండలం అలజంగి నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను ఆర్ఐ కల్యాణచక్రవర్తి, వీఆర్వో చింతల రామసుధాకర్ పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఇసుక ట్రాక్టర్లను తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. తహసీల్దారు త్రినాథరావునాయుడు ఆదేశాల మేరకు ఈ మూడు ట్రాక్టర్ల నిర్వాహకులకు ఐదేసి వేల రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు ఆర్ఐ కల్యాణచక్రవర్తి తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం

బొబ్బిలి, ఏప్రిల్ 7: బొబ్బిలి ఎస్ఈబీ సర్కిల్ పరిధిలోని బాడంగి మండలం గొల్లాది గ్రామానికి చెందిన గొర్లె అప్పలనాయుడు 51 మద్యం సీసాలు తరలిస్తుండగా ఆదివారం పట్టుబడినట్లు ఎస్ఈబీ సీఐ బీవీ మురళీధర్ తెలిపారు. పట్టుబడ్డ మద్యం సీసాలను సీజ్ చేశామని, నిందితుని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. మద్యం అక్రమరవాణపై ఉక్కుపాదం మోపుతున్నామని, నాటు సారా తయారీ, అమ్మకం, రవాణా వంటి వాటికి పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ఎస్ఐలు ఎస్‌వీ రామారావు, ఎల్.తిరుపతిరావు, సిబ్బంది హెచ్‌సీ బి.మాధవిదేవి పాల్గొన్నట్లు సీఐ తెలిపారు.

మోటార్ సైకిళ్ల దగ్ధం



దగ్ధమైన ద్విచక్ర వాహనం

బాడంగి: మండల కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున రెండు మోటారు సైకిళ్లకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించినట్లు ఎస్ఐ ఆర్.జయంతి తెలిపారు. శివాలయం ఎదురుగా ఉన్న కోరుపల్లి అప్పలస్వామికి చెందిన ఒక మోటారు సైకిల్, మరడాన రాముకు చెందిన ఒక స్కూటీకి నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. అప్పలస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

బెల్లంఊట ధ్వంసం

రాజాం, ఏప్రిల్ 7: ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అక్రమ మద్యం, ఇసుక, సారా రవాణా విషయంలో ప్రత్యే నిఘా ఏర్పాటు చేశామని ఎస్ఈబీ సీఐ శ్రీధర్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలో వీవీఆర్ పేట, కోయలగుమ్మడి, తలతంపరలో 14000 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. 27 లీటర్లు సారాను పట్టుకొని ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు. రేగిడిలో ఒకటి, రాజాంలో రెండు ట్రాక్టర్లలోని 13.5 టన్నుల ఇసుకను సీజ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాసరెడ్డి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

సారా స్థావరాలపై దాడి

లక్కవరపుకోట (కొత్తవలస): మండలంలో నాటుసారా తయారీ కేంద్రాలపై ఆదివారం దాడులు నిర్వహించారు. కొత్తవలస ఎస్ఐ సుదర్శన్ ఆధ్వర్యంలో పోలీసులు దేవాడ గ్రామ పరిసర ప్రాంతాల్లో సుమారు వెయ్యి లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సారా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కుక్కదాడిలో మేక పిల్లలు మృతి



మృతి చెందిన మేక పిల్లలు

మెంటాడ: కుక్క దాడి చేయడంతో మేకపిల్లలు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన దేవర సత్తిబాబు తన మేకలను మేతకు తీసుకువెళ్తూ, మేక పిల్లలను గ్రామంలోని తన కల్లంలో కట్టి ఉంచాడు. ఈ క్రమంలో మధ్యాహ్నం ఒక కుక్క వచ్చి మేక పిల్లలపై దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో 13 మేక పిల్లలు చనిపోయాయి. దీంతో బాధిత రైతు తీవ్రంగా నష్టపోయాడు. జనసేన మండల అధ్యక్షుడు సబ్బవరపు రాజశేఖర్ పదివేల రూపాయలను ఆర్థికసాయం అందించారు.

వైభవంగా నూకాంబిక తీర్థం



ఘటాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం

శృంగవరపుకోట రూరల్: శృంగవరపు కోట మునసబువీధిలో ఉన్న నూకాంబిక అమ్మవారి 18వ తీర్థం ఘనంగా ఆదివారం సా యంత్రం ప్రారంభమైంది. ఆలయ ధర్మకర్త మళ్ల గణేష్ ఇంటి నుంచి అమ్మవారి ఘటాలు, సారె, పిండి వంటలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తీన్మార్, కోలాటం వంటి కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువత ఉన్నారు.

హింసకు పాల్పడితే చర్యలు

రాజాం రూరల్: ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో హింసాత్మక చర్యలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తప్పవని రాజాం టౌన్ సీఐ దాడి మోహనరావు హెచ్చరించారు. మండల పరిధిలోని ముద్దాడ జోగివలస, గార్రాజు చీపురుపల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పెద్దలతో చర్చలు జరిపారు. ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలో వివరించారు. తాత్కాలిక ఆవేశాలకు పోయి వివాదాలు సృష్టించవద్దని గ్రామస్థులకు హితవు పలికారు. యువత సైతం పంతాలు పట్టింపులకు పోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని సీఐ మోహనరావు సూచించారు.

'కవి సాయంత్రం' ఉపాధ్యక్షుడిగా కలగటి రమేష్

బొబ్బిలి, ఏప్రిల్ 7: బొబ్బిలి పట్టణానికి చెందిన ప్రభుత్వ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కలగటి రమేష్ 'కవి సాయంత్రం' అనే సాహితీ స్వచ్ఛంద సంస్థకు రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమితులయ్యారు. సంస్థ వ్యవస్థాపకుడు ముక్కెర సంపత్‌కుమార్ ఈ మేరకు నియామకపత్రాన్ని ఆయనకు పంపించారు. తెలుగుభాషా వికాసం కోసం, తెలుగు భాషాభిమానులందరితో కలిసి సాహితీ ఉద్యమం నిర్వహించడంలో ఈ సంస్థ విశేషమైన కృషి చేస్తోందని రమేష్ అన్నారు. తెలుగుభాషకు, సాహిత్యానికి పూర్వవైభవం తీసుకురావాలన్నదే భాషాభిమానుల ఆకాంక్ష అని ఇందుకోసం తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని రమేష్ తెలిపారు. రాష్ట్ర సంస్థకు ఉపాధ్యక్షునిగా నియమితులైన రమేష్‌ను పట్టణానికి చెందిన పలు సాహితీ సంస్థల ప్రతినిధులు అభినందించారు.

షాపింగ్‌మాల్ పనులు ప్రారంభమయ్యేనా?

- స్థలం వివాదంలో ఉందని ఆరోపణలు
- షాపుల కోసం ఎదురు చూస్తున్న వ్యాపారులు

గజపతినగరం: గజపతినగరం పంచాయతీ పరిధిలో షాపింగ్‌మాల్ నిర్మాణం చేపట్టాలని మూడేళ్ల కిందట ప్రణాళిక సిద్ధం చేసినా నేటికీ అమలుకు నోచుకోలేదు. దీంతో చిరువ్యాపారుల ఆశలు అడియాశలవుతున్నాయి. గజపతినగరం పంచాయతీ పరిధిలోగల 72 సెంట్ల స్థలంలో షాపింగ్‌మాల్ నిర్మాణం చేపట్టి ఆదాయ వనరులు సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని మూడేళ్ల కిందట ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు అధికారులు చీపురుపల్లిలోగల షాపింగ్ నిర్మాణం పరిశీలించి, అదేవిధంగా గజపతినగరంలో నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికీ పనులు మాత్రం ప్రారంభించ కాలేదు. అయితే పనులు ప్రారంభిస్తామని చెప్పి గ్రామ పెద్దలు తమ వద్ద అడ్వాన్సులు తీసుకున్నారని కొంతమంది చిరు వ్యాపారులు వాపోతున్నారు. ఈ నిర్మాణంలో జాప్యానికి స్థల వివాదమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. గజపతినగరం, పురిటిపెంట పంచాయతీలకు సంబంధించి పంచాయతీ స్థలంలో కొన్ని తీర్మానాలు చేసుకున్నారు. 1990లో గజపతినగరం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సంతతోట తోపాటు కొంత స్థలం గజపతినగరం పరిధిలో ఉండగా, అప్పటి గజపతినగరం గ్రామ సర్పంచ్ కొల్లా ఓడరాజు, పురిటిపెంట గ్రామ సర్పంచ్ గుమ్మా శ్రీనివాసరావు తోపాటు ఇరు గ్రామ పెద్దల సమక్షంలో సంతతోట పురిటి పంచాయతీకి, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి సబ్ రిజిస్టర్ వరకుగల పంచాయతీ స్థలం గజపతినగరం పంచాయతీకి చెందినట్లుగా తీర్మానం చేసుకున్నారు. అనంతరం గజపతినగరం గ్రామ సర్పంచ్ ఓడరాజు గ్రామసభలో పంచాయతీ తీర్మానం చేసి 72 సెంట్ల స్థలంలో 18మంది చిరువ్యాపారులకు షాపులు కట్టుకునేందుకు అనుమతులు ఇచ్చారు. అవి ప్రస్తుతం 51 మంది వ్యాపారుల వరకు చేరింది. అయితే ఇటీవల జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా కొన్ని షాపులు తొలగిపోయాయి. మరికొన్ని షాపులు పంచాయతీ స్థలంలో ఉన్నాయి. దీంతో పంచాయతీ అధికారులు ఈ స్థలంలో షాపులు కట్టి అద్దెలకు ఇస్తామని, ప్రస్తుతం షాపులు తొలగించాలని నోటీసులు ఇచ్చారు. ఇందుకు వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులు తొలగించారు. అనంతరం గ్రామసభలో తీర్మానం చేసి జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న స్థలంలో షాపులు కట్టేందుకు అడ్వాన్స్‌లు చెల్లించాలని గ్రామపెద్దలు సూచించడంతో అందుకు 15మంది వ్యాపారులు రూ.లక్ష చొప్పున చెల్లింపులు చేశారు. పనులు ప్రారంభించి షాపులు అప్పగించాలని వ్యాపారులు ఒత్తిడి తీసుకువస్తున్నారు. అయితే రెవెన్యూ రికార్డుల పరంగా పంచాయతీ స్థలం పురిటిపెంట గ్రామ రెవెన్యూ పరిధిలో ఉండడంతో గజపతినగరం పంచాయతీ పాలకులు షాపింగ్‌మాల్ నిర్మాణంపై ముందుకు అడుగులు వేయలేక పోతున్నారని ఆరోపణలు బహిరంగంగా వినవస్తున్నాయి. దీంతో వ్యాపారుల్లో బయాందోళన కొనసాగుతుంది. ఇచ్చిన నగదుకు రసీదులు లేవని పాలకులను నమ్మి లక్ష ల రూపాయలు వారి చేతిలో పెట్టామని ఎదురించి అడగలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ పాలకులు, అధికారులు తగుచర్యలు తీసుకుని వ్యాపారులను ఆదుకోవాలని కోరుతున్నారు.


షాపింగ్ మాల్ నిర్మాణం చేపట్టాల్సిన ప్రభుత్వ స్థలం

స్థలం వివాదంలో లేదు

పంచాయతీ పరిధిలోగల ప్రభుత్వ స్థలంలో షాపింగ్‌మాల్ నిర్మాణానికి గతంలోనే ప్రణాళికలు సిద్ధం చేశారు. స్థలానికి సంబంధించి ఎటువంటి వివాదంలేదు. నోటిఫికేషన్ కూడా గజపతినగరం పంచాయతీ పేరునే ఇస్తాం. పంచాయతీకి ఆర్థిక వనరులు సమకూర్చుకునే దిశగా చర్యలు చేపడుతున్నాం.

- ఎం.రమణ, ఈవో, గజపతినగరం

మిమ్స్ ఉద్యోగుల నిరసన శిబిరం తొలగింపు


పోలీసులకు, సీఐటీయూ నాయకులకు మధ్య వాగ్వాదం జరుగుతున్న దృశ్యం

నెల్లిమర్ల: నెల్లిమర్ల మిమ్స్ ప్రధాన గేటు సమీపంలో నిరసన దీక్ష శిబిరం ఏర్పాటుకు సీఐటీయూ నాయకులు ఆదివారం ఉదయం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. మిమ్స్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ గత రెండు నెలలుగా శిబిరం ఏర్పాటుచేసి నిరసన దీక్షలను కొనసాగిస్తున్నారు. ఈనేపథ్యంలో రెండు రోజుల కిందట పలువురు ఉద్యోగులు సహోద్యోగులపైనే భౌతిక దాడులు చేసిన దృష్ట్యా శిబిరం టెంట్‌ను పోలీసులు తొలగించారు. తిరిగి ఈ టెంట్‌ను పునరుద్ధరించేందుకు సీఐటీయూ నాయకులు ఆదివారం ఉదయం ప్రయత్నించినప్పటికీ పోలీసులు అంగీకరించలేదు. ఈ సమయంలో సీఐటీయూ నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. తప్పనిసరి పరిస్థితుల్లో సీఐటీయూ నాయకులు తమ్మినేని సూర్యనారాయణ, సుబ్బరావమ్మ తదితరులను అదుపులోకి తీసుకుని వేరే ప్రాంతాల్లోని పోలీసు స్టేషన్లకు తరలించారు.

'చర్చలతో సమస్యలు పరిష్కరించుకుందాం'

నెల్లిమర్ల: మిమ్స్ ఉద్యోగుల సమస్యలను చర్చల ద్వారానే పరిష్కరించుకుందామని యాజమాన్యం ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసంది. మిమ్స్ ఉద్యోగులు బయటి వ్యక్తుల ప్రలోభాలకు గురై హింసాత్మక మార్గం వైపు వెళ్లవద్దని సూచించింది. ఒకటి, రెండు రోజుల్లో చర్చలు ఫలించి శాంతియుతంగా ఒప్పందం చేసుకునే సమయం ఆసన్నమయందని స్పష్టం చేసింది. మిమ్స్ ఉద్యోగులపైన మరి కొంత మంది సహోద్యోగులై భౌతిక దాడులకు పాల్పడడం పట్ల తాము విచారం వ్యక్తంచేస్తున్నామని, ఈ ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని యాజమాన్యం తెలిపింది. ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విధుల్లో చేరాలని యాజమాన్యం కోరింది.

పాఠశాలల పనివేళలు కుదించాలి

సాలూరు రూరల్: ఎండలు ఠారెత్తిస్తున్న నేపథ్యంలో పాఠశాలల పనివేళలు కుదించాలని ఏపీటీఎఫ్ మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా బాలకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల వరకు నమోదవుతున్నాయన్నారు. పాఠశాలలో ఎండీఎం ముగిసిన తదుపరి మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో మండుటెండలో విద్యార్థులు ఇళ్లకు వెళ్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒకటి నుంచి రెండు కిలోమీటర్లు నడిచే పరిస్థితి ఉందన్నారు. ఈ నెలలో ఎలాగూ 9, 11, 14, 17, 21 తేదీల్లో సెలవులు ఉన్నాయన్నారు. ఎస్ఏ 2 పరీక్షలు సైతం ఈనెల 19తో ముగుస్తాయన్నారు. పాఠశాలలకు ఉదయం ఏడున్నర గంటల నుంచి 11.30 గంటల మధ్య నిర్వహించేలా ఉత్తర్వులివ్వాలని ఆయన కోరారు. పరీక్షలు కూడా ఉదయం 8 నుంచి 11 గంటల మధ్య నిర్వహించవచ్చని చెప్పారు. ఎండల ధాటిని దృష్టిలో పెట్టుకుని పాఠశాల పనివేళల్లో మార్పులు చేయాలని కోరారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి


మాట్లాడుతున్న రమణారావు

పాలకొండ: రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసే ఎజెండాను ప్రకటించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పాలకొండ కమిటీ గౌరవాధ్యక్షుడు దావాల రమణారావు డిమాండ్ చేశారు. పాలకొండ పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు సీహెచ్ సురేష్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. పురపాలక సంఘాలకు నిధులు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పాలకొండ పట్టణ కమిటీ కార్యదర్శి సీహెచ్ సంజీవి, కోశాధికారి పి.వేణు, శ్రామిక మహిళా సంఘ ప్రతినిధులు సీహెచ్ శ్రీదేవి, పడాల విమల, చింతల కార్తీక్, పడాల మణి, చింతల రఘు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల రూపురేఖలు మారుస్తా: మాధవి


ప్రచారం చేస్తున్న రవిశేఖర్, మాధవి

నెల్లిమర్ల: తనను గెలిపిస్తే నెల్లిమర్ల రూపురేఖలు మారుస్తానని కూటమి అభ్యర్థి లోకం మాధవి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని కొండపేట, తామస్‌పేట, గాంధీనగర్ కాలనీ ప్రాంతాల్లో టీడీపీ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో ఆమె ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయతీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, బీజేపీ నాయకుడు బూర్లె శ్రీధర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జనసేనలోకి 50 కుటుంబాలు

మెంటాడ: జగన్నాథపురం గ్రామంలో ముగ్గురు వార్డు మెంబర్లు, గ్రామ వలంటీర్‌తో కలిపి వైసీపీకి చెందిన 50 కుటుంబాలు జనసేనలో చేరాయి. వీరంతా జనసేన మండల అధ్యక్షుడు సబ్బవరపు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆరో వార్డు మెంబరు జెర్రి జోగులమ్మ, ఐదో వార్డు మెంబరు కందివలస సింహాచలం, ఎనిమిదివ వార్డు మెంబరు తిరుపతమ్మ, వలంటీర్ పోలి రాజు జనసేనలో చేరారు. రాజశేఖర్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కిడ్నీ వ్యాధితో ఇటీవల మృతిచెందిన పైడితల్లి కుటుంబానికి రూ.5వేలను జనసైనికులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన శ్రేణులు జి.కిరణ్, ఆర్.సతీష్, జె.విజయ, కృష్ణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆ వలంటీర్లపై చర్యలు తీసుకోవాలి

మక్కువ: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాపయ్యవలస, కాశీపట్నంకు చెందిన ఇద్దరు వలంటీర్లపై చర్యలు తీసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక శ్రీరామ నర్సింగ్ హోంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వైసీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వలంటీర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. సాలూరు నియోజకవర్గ ఆర్వోకు తెలియజేస్తామని చెప్పారు. గత నెల 29న పనసభద్ర పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నలుగురు వలంటీర్లపై ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్, డాక్టర్ పి.మల్లేశ్వరరావు, చింతల తవిటినాయుడు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోండి


అవగాహన కల్పిస్తున్న అధికారులు

నెల్లిమర్ల: ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ డి.ధర్మరాజు, నగర పంచాయతీ కమిషనర్ పి.బాలాజీప్రసాద్, స్వీప్ నోడల్ అధికారి సూర్యకాంతం సూచించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం స్థానిక ఫుట్‌బాల్ మైదానంలో వాకర్లతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తెలుసుకునేందుకు టోల్‌ఫ్రీ నెంబర్ 1950కు ఫోన్‌చేయాలని సూచించారు. పేరు లేని వారు ఈనెల 14వ తేదీలోగా నమోదు చేసుకునేందుకు వీలుఉందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు.

రోడ్డు మధ్యలో పాకపై అభ్యంతరం


పాక ఏర్పాటుపై ఆరా తీస్తున్న అధికారులు

భామిని: పెద్దదిమిలి గ్రామంలోని ఓ వీధిలో రహదారి మధ్యన తండాల సోమేష్ అనే వ్యక్తి పాక నిర్మించడంపై ఆ వీధివాసులు ఆదివారం ఆందోళన చేశారు. ఈ మేరకు సచివాలయం వీఆర్వో వినోద్‌కు సమాచారం అందించా రు. ఆయన ఘటనా స్థలానికి చేరుకుని క్షేత్ర స్థాయిలో రికార్డులు పరిశీలించారు. ఈ ప్రాంతంలో నిర్మించడానికి ఎటువంటి అధికారం లేదని తెలిపారు. ఒక వేళ దౌర్జన్యంగా నిర్మించినా తొలగిస్తామని ఆయన హెచ్చరించారు.

సచివాలయంలో అంగన్‌వాడీ కేంద్రం

- భవన నిర్మాణ పనుల్లో జాప్యం
- ఇబ్బందులు పడుతున్న చిన్నారులు, సిబ్బంది, లబ్ధిదారులు


సచివాలయంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్న దృశ్యం


అసంపూర్తిగా నిలిచిన అంగన్‌వాడీ భవన నిర్మాణం

దత్తిరాజేరు: బిల్లుల సమస్యతో నత్తనడకన సాగుతున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు.. ఇబ్బందికర పరిస్థితిలో కేంద్రాన్ని సచివాలయంలో నిర్వహిస్తున్న వైనం. అవస్థలు పడుతున్న చిన్నారులు, బాలింతలు, గర్భిణులు, సిబ్బంది. ఇదీ దత్తిరాజేరు మండలంలోని వంగర అంగన్‌వాడీ కేంద్రం పరిస్థితి. వంగర గ్రామంలో నూతనంగా అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు చేపడుతున్నారు. అయితే బిల్లులు సకాలంలో మంజూరు కాకపోవడంతో నిర్మాణ పనుల్లో జాప్యం ఏర్పడుతోంది. గ్రామంలో అద్దె భవనాలు అందుబాటులో లేకపోవడంతో గ్రామపెద్దల సూచన మేరకు స్థానిక సచివాలయంలోని ఒక గదిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. సుమారు ఏడాది నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ సచివాలయంలో బాలింతలు, గర్భిణులు, చిన్నారులతో ఇబ్బందులు పడుతున్నారని అంగన్‌వాడీ కార్యకర్త వాపోతున్నారు. భవనాలను త్వరగా పూర్తిచేయాలని ఆమె కోరుతున్నారు.

పనులు వేగవంతంగా జరుగుతున్నాయి

అంగన్‌వాడీ భవనం నూతనంగా నిర్మిస్తుండడంతో సచివాలయంలోని ఒక గదిలో కేంద్రాన్ని నిర్వహించాల్సి వస్తోంది. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. త్వరలోనే అంగన్‌వాడీ కేంద్రంలో తరగతులు నిర్వహిస్తాం.

- నాగమణి, సీడీపీవో

నా రాజకీయ వారసురాలు జగదీశ్వరి

- మాజీ మంత్రి శత్రుచర్ల


పార్టీలోకి చేరినవారిని ఆహ్వానిస్తున్న శత్రుచర్ల

కొమరాడ: 'నా రాజకీయ వారసురాలు తోయక జగదీశ్వరి' అని మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు ప్రకటించారు. మండలంలోని పాలెం గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ ఉదయశేఖర్‌పాత్రుడు అధ్యక్షతన ఆదివారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి, జగదీశ్వరిని గెలిపించాలని కోరారు. అనంతరం వన్నాం గ్రామ సర్పంచ్ మాదలంగి విజయలక్ష్మి ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలోకి చేరిన వారందరికీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ కూటమి అభ్యర్థి తోయక జగదీశ్వరి, జనసేన సమన్వయకర్త మల్లేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్రదేవ్‌తో పాటు పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలెంలో బాబు ష్యూరిటీ

కొమరాడ: మండలంలోని పాలెం, వన్నాం గ్రామాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు ఉదయశేఖర్‌పాత్రుడు అధ్యక్షతన ఆదివారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి తోయక జగదీశ్వరి పాల్గొని, సూపర్ సిక్స్ పథకాలను వివరించారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి


నిరసన తెలుపుతున్న అసోసియేషన్ సభ్యులు

పార్వతీపురంటౌన్: ప్రధాన రాజకీయ పార్టీలు అగ్రిగోల్డ్ బాధితుల వైపు ఉంటారో.. యాజమాన్యం వైపో ఉంటారో తేల్చుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈవీనాయుడు అన్నారు. పార్వతీపురం పట్టణంలో ఆదివారం అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇప్పటివరకు 252 సార్లు బటన్ నొక్కి అనేక సంక్షేమ పథకాలకు డబ్బులు పంచి పెట్టారని, కానీ, అగ్రిగోల్డ్ బాధితులకు ఇంతవరకు న్యాయం చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో 10లక్షల అగ్రిగోల్డ్ బాధితులు వైసీపీని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్రీనివాసరావు, ఎస్.అనంతరావు, తదితరులు పాల్గొన్నారు.

అచ్చెన్నకు టీడీపీ నాయకుల పరామర్శ


అచ్చెన్నను పరామర్శిస్తున్న టీడీపీ నాయకులు

గరుగుబిల్లి: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును స్థానిక పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు. అచ్చెన్నాయుడు తల్లి కళావతమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్, అరకు టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ, పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులుతో పాటు జాగాన రవిశంకర్, గుంట్రెడ్డి రవికుమార్, దొగ్గ మోహన్, మరిశర్ల కార్తీక్, గొంగాడ రామ్మూర్తి, తదితరులు శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని అచ్చెన్న గృహానికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. కళావతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

రాష్ట్రంలో వైసీపీ ఓటమి తథ్యం


మాట్లాడుతున్న కళావెంకటరావు

గరివిడి: రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన వైసీపీ ప్రభుత్వ ఓటమి ఖాయమని కూటమి అభ్యర్థి కిమిడి కళావెంకటరావు అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక ఫేకర్ ఆఫీసర్స్ క్లబ్‌లో గరివిడి మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పరిపాలనతో ప్రజలు విసుగు చెందారని అన్నారు. కందిపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ కంది శాంతి, కంది అప్పలనాయుడు, కంది శంకరరావు తదితర 20 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరాయి. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, బీజేపీ నేత శంకర్‌లాల్ శర్మ, మాజీ ఎంపీపీ పైల బలరాం, మాజీ వైస్ ఎంపీపీ బలగం వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు సారిపాక సురేష్‌కుమార్, కోడూరు మాజీ సర్పంచ్ వెంపడాపు రమణమూర్తి, గరివిడి పట్టణ నేతలు వటికెల్ల సత్యం, దుక్క రామకృష్ణ, జి.సత్తిరాజు, తూట శ్రీను పాల్గొన్నారు.

వైసీపీని ఇంటికి పంపించాలి


సంధ్యారాణికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

మెంటాడ: సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి తన అత్తవారి గ్రామమైన కొండలింగాలవలస పంచాయతీలో ఆదివారం ప్రచారం చేశారు. మొత్తం 14 శివారు గ్రామాల్లో పర్యటించారు. అన్నిచోట్లా ఆమెకు స్థానికులు అఖండ స్వాగతం పలికారు. పలుచోట్ల వారి సమస్యలను ఆమె వద్ద ఏకరువు పెట్టారు. రెడ్డివానివలసలో సుమారు 50 కుటుంబాలు, మామిడివలసలో సుమారు 50 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో చలుమూరి వెంకటరావు, అన్నవరం ఎంపీటీసీ గుమ్మిడి ప్రవీణ్, జి.సింహాచలం, ఎర్నాయుడు, ఎస్.గురునాయుడు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలోకి భూదేవి


పవన్‌కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరుతున్న భూదేవి

పాలకొండ: పాలకొండ నియోజకవర్గ నాయకురాలు, నారీశక్తి అవార్డు గ్రహీత పడాల భూదేవి జనసేన పార్టీలో చేరారు. ఆదివారం అనకాపల్లి పర్యటనలో ఉన్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సమక్షంలో ఆమె పార్టీలో చేరారు. భూదేవి వెంట మాజీ జడ్పీటీసీ సామంతుల దామోదరరావు, మాజీ జడ్పీ వైస్ చైర్‌పర్సన్ ఖండాపు జ్యోతి, టీడీపీ నాయకులు ఖండాపు వెంకటరమణమూర్తి తదిరులున్నారు.

సాయిబాబా ఆలయంలో సుదర్శన హోమం


పూజల్లో పాల్గొన్నభక్తులు

గరుగుబిల్లి: మండల కేంద్రంలోని శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైసీపీ విస్తృత స్థాయి మండల సమావేశం

శృంగవరపుకోట రూరల్: మండల కేంద్రమైన శృంగవరపుకోటలో ఆదివారం వైసీపీ విస్తృత స్థాయి మండల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బొత్స మాట్లాడుతూ పురందేశ్వరి, ఓ దినపత్రిక, టీడీపీపై పలు విమర్శలు చేశారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తమ పార్టీకంటే ఎక్కువగా ప్రతిపక్ష టీడీపీపై బురద జల్లడానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. 21మంది ఐపీఎస్, ఐఏఎస్‌లు వైసీపీకి అనుకూలంగా ఉన్నారని, వారిని మార్చాలని ఎన్నికల కమిషన్‌ను కోరడం అర్థంలేని చర్య అన్నారు. ఈ ఐపీఎస్‌లను మార్చేసి ఆ పత్రికా సంస్థల్లో పనిచేస్తున్న వారిని కలెక్టర్లు, ఎస్పీలుగా నియమిస్తే పురందేశ్వరికి బాగుంటుందోమో అని ఎద్దేవా చేశారు.

బొబ్బిలి మసీదులో ఇఫ్తార్ విందు


విందులో పాల్గొన్న ముస్లింలు

బొబ్బిలి: స్థానిక జామియా మసీదులో రంజాన్ సందర్భంగా ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలతో పాటు మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణ, శంబంగి వేణుగోపాల నాయుడు, రేజేటి విన్ను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూకాలమ్మ పండగ


సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

వేపాడ: మండలంలోని బొద్దాం గ్రామంలో గ్రామ దేవత నూకాలమ్మ అమ్మవారి పండగను పురస్కరించుకుని వారం రోజులుగా అమ్మవారి ఘటాలను ఊరేగిస్తున్నారు. గ్రామంలో రాత్రివేళల్లో జానపద కళలను తలపించే విధంగా గ్రామంలో జరిగే ఘటనలనే మార్చి ప్రజలంతా నవ్వుకునేలా ఓలకాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామస్థులకు ఆహ్లాదాన్ని కల్పిస్తున్నారు. ప్రతి రోజు గ్రామంలోని రామాలయం వద్ద ఓలకాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పెద్దలు తెలిపారు.

క్లుప్తంగా..

నేటి నుంచి నూకాలమ్మ జాతర

పాచిపెంట: ఉగాది సందర్భంగా ఈనెల 8, 9 తేదీల్లో స్థానిక శ్రీనూకాలమ్మ ఆలయం వద్ద జాతర నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులపాటు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు.

టీడీపీ నాయకుల ప్రచారం

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: కూటమి అభ్యర్థి బోనెల విజయచంద్రను గెలిపించాలని కోరుతూ స్థానిక టీడీపీ నాయకులు పట్టణంలో ఆదివారం ప్రచారం చేశారు. పట్టణంలోని 28 వార్డుతో పాటు రెండో వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బార్నాల సీతారాం, ఎస్.భాస్కరరావు, జనసేన నాయకుడు రాజాన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయి మందిరం వార్షికోత్సవం


పూజల్లో పాల్గొన్న భక్తులు

పార్వతీపురం రూరల్: పెద్దబండపల్లి గ్రామంలో షిర్డీసాయి మందిర మూడో వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయి చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. అన్నదాన కార్య క్రమం ఏర్పాటుచేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

గుమ్మలక్ష్మీపురం: ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రా, ఒడిశా సరిహద్దుల్లో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఆదివారం గుమ్మలక్ష్మీపురం మండలం చెముడుగూడ పంచాయతీ తాటీకలలో ఏర్పాటుచేసిన పోలీసుల చెక్‌పోస్టు వద్ద ఎల్విన్‌పేట ఎస్ఐ బి.శివప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా ఆంధ్రా, ఒడిశా వైపు వెళ్లే వాహనాలను, ఒడిశా రాష్ట్రం నుంచి ఆంధ్రా రాష్ట్రంలోకి వస్తున్న పలు వాహనాలను తనిఖీలు చేశారు. వాహనాల్లో మద్యం సీసాలు గానీ, డబ్బులు గానీ తరలిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు